పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# నెహెమ్యా కట్టిన గొప్ప గోడ

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

పారశీక రాజైన అర్తహషస్త కాలంలో అతిశక్తివంతమైన పారశీక రాజ్యము ప్రపంచాన్ని పరిపాలించింది. రాజునకు అత్యంత నమ్మకమైన సేవకుడు నెహెమ్యా. రాజు భోజనమును తిని పరీక్షించి రాజు ప్రాణమును కాపాడడం నెహెమ్యా విధి.



ఒకరోజు నెహెమ్యా విచారముఖమును కలిగిఉండడం రాజు గమనించాడు. రాజు  నెహెమ్యాతో నీ విచారమునకు కారణమేమిటని అడిగాడు. "రాజు చిరకాలము జీవించును గాక! నా పితరుల సమాధులుండు పట్టణము పాడైపోయి దాని గుమ్మములు అగ్నిచేత కాల్చబడి యుండగా నాకు దుఃఖము కలుగకుండునా అని నెహెమ్యా రాజుతో అన్నాడు.



నేను నీకేమిచేయవలెనని నీవుకోరుచున్నావు అని రాజు నెహెమ్యాను అడిగాడు. అప్పుడు నెహెమ్యా రాజుతో "నేను నీ దయను పొందిన యెడల నేను నా దేశమునకు పోయి పాడైన యెరూషలేము పట్టణమును తిరిగి కట్టుటకు నన్నుపంపుము" అని వేడుకున్నాడు. అందుకు రాజైన అర్తహషస్త అంగీకరించి నెహెమ్యా ప్రయాణములో కాపాడబడునట్లు తాకీదులను కూడా ఇచ్చాడు.



అంతేగాక పట్టణమును తిరిగి నిర్మించుటకు అవసరమైన దూలములు మ్రానులను నెహెమ్యాకు ఇవ్వవలసిందిగా రాజు తన అడవులను కాయు ఆసాపుకు ఆజ్ఞ ఇచ్చాడు.



నెహెమ్యా యెరూషలేముకు వచ్చినప్పుడు అక్కడఉన్న వారితో "మనకు గొప్ప శ్రమ కలిగియున్నది, పట్టణము కాల్చబడి దాని పునాదులు పాడైపోయినవి, మనము పట్టణమును మరలా తిరిగికట్టుదము" రండి అని అన్నాడు. రాజైన అర్తహషస్త ఏ విధముగా తనకు సహాయంచేసిందీ, దేవుని కరుణాహస్తము తనతో ఎలా ఉన్నదీ నెహెమ్యా వారికి తెలియజేసాడు.



నెహెమ్యా యొక్క మాటలు వారిని పనిచేయుటకు పురికొల్పిఉంటాయి. వారందరూ నెహెమ్యా మాటకు అంగీకరించి పట్టణమును తిరిగి కట్టుటకు పూనుకొన్నారు.



యూదులు కాని సన్బల్లటు,  టోబీయా, గెషోము అను ముగ్గురు పనికిమాలిన వారు పట్టణమును తిరిగి కట్టుటకు ఒప్పుకొనక నెహెమ్యాను భయపెట్టుటకు ప్రయత్నించిరి.



పని జరుగుచుండగా సన్బల్లటు,  టోబీయాలు కోపముతో మీరుకట్టిన గోడపై "ఒక నక్క ఎగిరిన యెడల ఆగోడ పడిపోవును" అని యూదులను ఎగతాళి చేశారు. అందుకు నెహెమ్యా వారికి ఎలాంటి సమాధానమును ఇవ్వక దేవునికి ప్రార్ధన చేశాడు.



ఎగతాళి చేయుట వలన ప్రయోజనమేమియు కలుగలేదని సన్బల్లటు,
టోబీయాలు గ్రహించి యెరూషలేము మీదికి యుద్ధమునకు వచ్చి పనిని
ఆటంకపరచుటకు చూడగా నెహెమ్యా దేవునికి
ప్రార్థన చేసి వారిని ఎదుర్కొనుటకు కావలి
వారిని రాత్రింబగళ్ళు కాపలా ఉంచాడు.



యూదులు చాలా ప్రయాసతో
పనిచేయుచున్నందున వారు
అలసిపోయారు. కొందరు తాము
పనిచేయుచుండగా శత్రువులు
వచ్చి చంపుదురేమోయని
భయపడ్డారు. అయినను
నెహెమ్యా పట్టువిడువక మన
దేవుడు శత్రువులకంటే
శక్తిమంతుడు అని చెప్పివారిని
బలపరచి కాపలా వారిని
నియమించి పనిని
కొనసాగించాడు.





నాయకుడిగా నెహెమ్యా
గొప్ప మాదిరి చూపించాడు.
అర్తహషస్త తనను
యెరూషలేముపై అధిపతిగా
నియమించినను ప్రజలనుండి
ఆహారమును మరియు
ధనమును తీసికొనుటకు
అధికారముండినను నెహెమ్యా
అలాగు
చేయలేదు.



అతడు ప్రజలందరితో కలిసి
పట్టణమును కట్టు పనిలో
ప్రయాస పడ్డాడు. భోజనం
కొనుటకు తన సొంత
ధనమును
వినియోగించాడు.

గోడలు కట్టు పని పూర్తయింది. కేవలం పట్టణ గుమ్మమునకు తలుపులు బిగించడం మాత్రమే మిగిలింది. ఈ సంగతులను వినినప్పుడు సన్బల్లటు, టోబీయా, గెషోములు నెహెమ్యాకు హాని చేయుటకు ఆలోచించారు.



ఓనో అను మైదానమందున్న గ్రామములలో ఒక దాని దగ్గర కలిసికొందము రమ్ము అని వారు నెహెమ్యాకు వర్తమానము పంపారు. వారు తనకు హాని తలపెట్టుటకే వర్తమానము పంపారని నెహెమ్యా తెలిసికొని నేను చేయుచున్న పనిని విడిచి నేను మీ యొద్దకు రాలేను అని సమాధానమిచ్చాడు.




ఎట్టకేలకు యెరూషలేము
గోడలు పూర్తిగా
కట్టబడ్డాయి.
దానిని కాయుటకు నెహెమ్యా
కావలివారిని ఏర్పరచాడు.



బాగా ప్రొద్దెక్కు వరకు
మరియు రాత్రి
సమయములలో

యెరూషలేము గుమ్మపు
తలుపులు తీయకూడదని
నెహెమ్యా ఆజ్ఞాపించాడు.

ఇప్పుడు యెరూషలేము పట్టణం సురక్షితమైనది. చెరనుండి విడుదలైన యూదులు ప్రపంచపు నలుదిక్కులనుండి యెరూషలేముకు రావడం మొదలుపెట్టారు. అనేక సమస్యలు ఎదురైననూ నెహెమ్యా దేవుని సహాయముతో దేవుడు తనకు అప్పగించి పనిని పూర్తిచేశాడు. అతడు యెరూషలేములోనే ఉండి ప్రజలు దేవునికి లోబడునట్లు వారికి సహాయం చేశాడు.



నెహెమ్యా కట్టిన గొప్ప గోడ

ఈ కథను మనము బైబిలులో

నెహెమ్యా

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.